


# పోస్ట్‌మార్టమ్

– ఎలనాగ

**పోస్ట్‌మార్టమ్ అనేది దేనికి చేస్తారో మీకు తెలుసు కదా! పోస్ట్‌మార్టమ్‌కు ఎంత ప్రాముఖ్యం వుంటుందో కూడా మీకు తెలుసేనాయె. తెలియదనుకుంటే ఆ విషయాన్ని గురించి మీకొక కథ చెప్తాను వినండి.**

* * * * * *

ఒక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో స్వీపరుగా పని చేస్తుంది బైనాబాయి. ఆమెకు నా అన్నవాళ్ళెవ్వరూ లేరని కాదుగాని మొగుడూ, నలుగురు పిల్లలూ తప్ప తల్లిదండ్రులు, అప్పచెల్లెళ్ళు, అన్నదమ్ములు లేరు. ఆమె మొగుడు తాగి తందనాలాడేవాడేం కాదు గాని కూలి పని దొరికిన రోజే పదో పరకో అతని సంపాదన. ఆమెకు తలదాచుకోవడానికి ఆశ్రయం లేదని కాదుగాని పాత గోడలతో, కప్పు మీద పెద్ద పెద్ద చిల్లులతో అది ఎండావానల నుండి అంతగా రక్షణ నిచ్చేట్టుగా లేదు. ఆమెకు పూట గడవడమే కష్టం అన్నంతగా దరిద్రం లేదు గాని ఓ మోస్తరు పుష్టికరమైన తిండికోసం సరిపోయేటంత ఆదాయం లేదు. ఆమె బ్రతుకు మరీ అంత దుర్భరం కాదుగాని మధ్యతరగతి వాళ్ళకుండే సౌకర్యాలు కలలో కూడా ఆమెకు లభ్యం కావు.

అట్లాంటి బైనాబాయి ఆసుపత్రి సూపరింటెండెంటు గదిలో దీనంగా విలపిస్తోంది. "గా తొమ్మిది నెల్ల పోరన్ని సీరిస్తాసూస్తమని మీరంటంటె నా కడ్పునే సీరినట్టనిపిస్తందయ్యా! పోరగాడు వోయిన బాదతోనె మేముంటే మీరు గీ పోస్ట్‌మాష్టమొకటి వెట్టి మామన్సులకు సిత్రవద వెట్టింద్రు సారూ! నిన్న పొద్దుగాల సంది మా మొగమనిసి పిల్లి వట్టిన కోడోలె గూసున్నడు. మీ కాల్లు మొక్కుత, సీరుడు బందువెట్టి పోరన్ని మాకియ్యుండ్రి సారూ!" అంటూ ఏడుస్తోంది బైనాబాయి.

ఆ ఉదయం ఆమె మొగునికి పని దొరకడంతో కూలికని వెళ్ళిపోయాడు. పదేళ్ళవయసున్న తన పెద్ద కూతురుకు మిగతా పిల్లల పర్యవేక్షణను అప్పగించి ఆసుపత్రి డ్యూటీకని వెళ్ళింది బైనాబాయి. పదకొండు గంటల ప్రాంతంలో పక్కింటి మనిషొకాయన వచ్చి బైనాబాయి చిన్న కొడుకు బావిలో పడ్డట్టు చెప్పడంతో డ్యూటీ వదిలి ఏడ్చుకుంటూ ఇంటికి పరుగెత్తింది బైనాబాయి. ఇంటి ముందరే వున్న బోడబావి దాకా పాక్కుంటూ పోయి పిల్లవాడు అందులో పడేదాకా వాడి అక్కకు ఆ విషయం తెలియనే తెలియదు. తెలిసిన వెంటనే ఆ పిల్ల ఏడ్వడంతో ఇరుగుపొరుగు వాళ్ళు జమై ఓ ఇద్దరు మనుషులు బావిలోకి దిగి శవాన్ని బయటకు తీశారు. అయితే ప్రాణం పూర్తిగా పోలేదేమోనన్న ఆశ ఒకటి మిణుకు మిణుకు మనడం వల్ల ఉన్న పళంగా పిల్లవాణ్ణి ఆసుపత్రికి తీసుకు వెళ్ళింది బైనాబాయి.

ఆసుపత్రిలో ఆ పూట క్యాజువాల్టీ మెడికల్ ఆఫీసరుగా డ్యూటీ చేస్తోంది డాక్టర్ కల్పవల్లి. ఆమె బైనాబాయి కొడుకును పరీక్షచేసి ప్రాణంలేదని తేల్చడంతో వెంట వచ్చిన వాళ్ళు ఒక్కుమ్మడిగా ఏడుపును ఎక్కువ చేశారు. డాక్టర్ కల్పవల్లికి కూడా మనసు కొంచెం వికలమై పోయింది. వైద్యవృత్తిలో చేరినప్పటి నుండి ఎన్నో చావులను చూసింది ఆమె. కానీ మృతుడు మరీ తొమ్మిది నెలల పిల్లవాడు కావడంవల్ల, అదీగాక బైనాబాయి రోజూ తన కళ్ళముందే పనిచేసేదవటంవల్లనేమో, ఆమెకు మనసును ఎవరో కలచివేసినట్టయింది. ఆర్ద్రమైన హృదయంతో బైనాబాయికి ఓదార్పు మాటలు చెప్పింది.

ఇంతలో హాస్పిటల్ ఆర్.ఎం.ఓ. డాక్టర్ శంభులింగంకు ఆ వార్త తెలిసి క్యాజువాల్టీకి వచ్చాడు. ఆసుపత్రిని నడిపించడంలో సూపరింటెండెంట్‌కు సహాయం చేస్తూ తత్సంబంధమైన వ్యవహారాలన్నిటినీ చూసుకోవడం ఆర్.ఎం.ఓ. పని. అందుకే డాక్టర్ శంభులింగం పొద్దస్తమానం వక్కలా హాస్పిటలంతా తిరుగుతుంటాడు. 'ఈ గుంటనక్కగాడొచ్చాడంటే ఇక ఈ కేసును ఎం.ఎల్. సి. చేసేదాకా వదలడు' అని లోలోపలే భయపడింది డాక్టర్ కల్పవల్లి.

ఆమె అనుకున్నట్టే అయింది.

"డాక్టర్ కల్పవల్లీ. ఈ కేసును ఎం.ఎల్.సి. చేయాలని నీకు తెలుసుకదా అమ్మా" అన్నాడు కళ్ళు చికిలిస్తూ డాక్టర్ శంభులింగం.

ఎలాంటి అనుమానాలకు తావులేని పరిస్థితిలో మరణించిన ఆ పసిపిల్లవాని దేహాన్ని పోస్టుమార్టమ్ కు పంపించడమెందుకు? ఇతరులెవరూ తన కొడుకును బావిలోకి తోసే అవకాశమే లేదని కొద్దిసేపటి క్రితమే చెప్పింది బైనాబాయి. పోనీ, ఇంట్లోని వాళ్ళే ఎవరైనా ఆ పని చెయ్యొచ్చు ననుకుంటే, బైనాబాయి కుటుంబంలో అట్లాంటి పరిస్థితులు వున్న దాఖలాలేదు. మరటువంటప్పుడు ఆ కేసును మెడికో లీగల్ కేసు (ఎం.ఎల్.సి.) చేసి శవాన్ని పోస్టుమార్టంకు పంపడమెందుకు? అనుకుంది డాక్టర్ కల్పవల్లి. అనుకుని ఆ విషయాన్ని డాక్టర్ శంభులింగంతో అన్నది కూడా.

కానీ అతడు వింటేనా! "నథింగ్ డూయింగ్. యూ మస్ట్ డూదిస్ కేస్ ఎన్.ఎం.ఎల్.సి. అండ్ సెండ్ ది బాడీ ఫర్ పోస్టుమార్టమ్. దట్సాల్" అని పట్టుబట్టాడు.

పోస్టుమార్టం చేసే ఏ కేసు గురించైనా పోలీసులకు తెలియజెయ్యాల్సి వుంటుంది హాస్పిటల్ వాళ్ళు. ఇక పోలీసులు రంగంలోకి దిగారా, అంతే సంగతులు. నానా రభస చేసి పెద్ద మొత్తంలో డబ్బు గుంజేదాకా వదలరు. ఆ విషయాన్ని తల్చుకున్న డాక్టర్ కల్పవల్లికి బైనాబాయి మీద ఎంతో

### ◆అవసరంలేని బోర్డు◆

కొండ మలుపులో అతను కారుకు హఠాత్తుగా బ్రేక్ వేశాడు. లేకపోతే అతని కారు ఆ లోయలో పడిపోయేదే! ఇంతలో ఒకతను అటురావడం చూసి, 'ఈ ప్రాంతాల వుండే వారికి ఏమైనా బుద్ధి ఉందా? ఈ మలుపు పక్కన లోయ వుందని ఒక బోర్డు ఇక్కడ తగలెట్టొచ్చు కదా?' అన్నాడు.

"చాలాకాలంగా ఇక్కడ అలాంటి బోర్డు ఒకటుండేదండి. ఏ కారుకీ ప్రమాదం జరక్కపోవడంతో ఇక ఆ బోర్డు ఎందుకులే అని తీసేసి వుంటారు."

జి.ఎ.జి.

జాలి కలిగింది.

కాని కళ్ళూ మనసూలేని హాస్పిటల్ వ్యవస్థకు, దాని రూల్స్‌కు ఏ విషయమైనా సమంజసంగా వుండాలనే వివేక మెక్కడిది?

బైనాబాయి ఆర్.ఎం.ఓ.ను ఎంతో బతిమాలింది. "నీ కాళ్లు మొక్కుత సారూ! పిల్లగాన్నియ్యండ్రి సారూ! ఎమ్మెల్సి చెయ్యకుండ ఇడ్సిపెడ్తె మీకేం సిక్కులొస్తవని, నా పిల్లల మీద ఒట్టుపెట్టి సెప్తున్న. గసుంటిదేమన్న ఎల్లినట్టైతే గప్పుడు నన్ను నౌకర్లకెల్లి దీసి ఎల్లగొట్టుండ్రి సారూ!" అంటూ కాళ్లావేళ్లా పడింది. కానీ శంభులింగం రాతిగుండె కరగలేదు. సూపరింటెండెంటు చెబితే తప్ప మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు పంపకుండా వదిలేది లేదన్నాడు. చేసేదేమీ లేక సూపరింటెండెంటు దగ్గరికి వెళ్ళి తన గోడును వెళ్ళబోసుకుంది బైనాబాయి.

సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమోహన్ చండశాసనుడు. ఉద్యోగంలో శంభులింగం కంటే ఒక మెట్టుపైనవున్న డాక్టర్ కృష్ణమోహన్‌లో కరడుగట్టినతనం కూడా ఒక మెట్టు ఎక్కువే. అయితే అతనికి నిజాయితీపరుడని పేరుంది. లంచగొండి కాదు. కానీ రూల్స్ విషయంలో మాత్రం వెంట్రుకమందం కూడా తేడా వుండకూడదంటాడు,

"బైనాబాయి, ఈ హాస్పిటల్లో అన్ని విషయాలు ఎంత న్యాయంగా జరుగుతాయో నీకు తెలుసు కదా! నువ్వు ఈ హాస్పిటల్లో పని చేస్తున్నావని నీ కొడుక్కు పోస్టుమార్టమ్ చెయ్యకుండా వదిలిపెట్టలేము కదా! ఎవరికైనా రూలు రూలే" అన్నాడు డాక్టర్ కృష్ణమోహన్.

బైనాబాయి ఎంత వేడుకున్నా లాభం లేకపోయింది. ఆఖరుకు పోస్టుమార్టమ్ అయినాక గానీ పిల్లవాడి మృతదేహాన్ని ఆమెకు ఇవ్వలేదు. ఆ పోస్టుమార్టమ్‌ను చెయ్యాల్సిన డ్యూటీ కూడా డాక్టర్ కల్పవల్లికే రావడం యాదృచ్ఛికం.

తన కొడుక్కు మార్చురీలో పోస్టుమార్టమ్ జరుగుతుంటే బయట కూర్చుని వున్న బైనాబాయికి తన గుండెనే ఎవరో కత్తులతో చీరుతున్నట్టు భరించరాని బాధ కలిగింది.

కుమిలి కుమిలి ఏడ్చిన ఆమెలో శక్తి క్షీణించింది. నిస్త్రాణంగా నిర్వేదంగా కూలబడింది.

** ** ** **

ఆ హాస్పిటల్ భవనమిప్పుడు గుర్తుపట్టరానంతగా మారి పోయింది. పైన అంతస్థొకటి లేచి, హాస్పిటల్ ఆవరణలో ఒక చిన్న గార్డెన్ నెలకొంది. ఆసుపత్రి ఆవరణలోని తోవలన్నిటికీ సిమెంటు చేశారు. మెర్క్యురీ బల్బులతో కరెంటు స్తంభాలను వేశారు.

అప్పటికి ఒక సంవత్సరం క్రితం ఆదే హాస్పిటల్లో బైనాబాయి కొడుక్కు జరిగిన పోస్టుమార్టమ్ తాలూకు విషాదస్మృతి డాక్టర్ కల్పవల్లి మెదడు పొరల్లో పల్చబడి పోయింది. ఆ పోస్టుమార్టమ్ రిపోర్టు నార్మల్ అని వచ్చింది.

హాస్పిటల్ కారిడార్లో నడుస్తున్న డాక్టర్ కల్పవల్లికి సూపరింటెండెంట్ రూములోకి పోతున్న డాక్టర్ తిలక్ కనిపించాడు.


డాక్టర్ తిలక్ అదే టౌన్లో ప్రైవేటుగా ఎక్స్‌రే, స్కానింగ్ ప్లాంట్లు పెట్టుకొని నడుపుతున్న రేడియాలజిస్టు. బాగా సంపాదించిన వాడని అతని కారూ ఇల్లూ చెప్తాయి. ఆ టౌన్లో ఒక సంపన్నుడిగా, పలుకుబడి గలవానిగా అతనికి పెద్ద పేరుంది. అతనొక సంకటంలో పడ్డాడు. అతని కొడుక్కు క్లాసుమేటూ దూరపు చుట్టమూ అయిన ఒక అమ్మాయి కొద్ది రోజుల క్రితమే అతినింటికి గెస్టుగా వచ్చింది. ఆమె పేరు లావణ్య. డాక్టర్ తిలక్ కొడుకు పేరేమో వివేక్. వివేక్‌కు చెల్లెలయిన మాలిని ఇంటర్ సెకండియర్ చదువుతోంది. వాళ్లు ముగ్గురు కలిసి సాయంత్రం వేళ ఊరి బయటికి షికారుకని వెళ్లారు. పొలాల్లోపలికి వెళ్లి గట్టుమీద కొంతసేపు కూర్చున్నారు. తిరిగి వచ్చేటప్పుడు కొంచెం చీకటి పడింది. ఇంతలో వివేక్ లఘుశంక తీర్చుకోవడానికి వాళ్లిద్దర్ని వదిలి

రోజూ స్కూలుకి ఆలస్యంగా వచ్చే ఓ కుర్రాణ్ణి టీచర్ అడిగాడు.

"ఏరా రోజూ స్కూలుకి ఆలస్యంగా వస్తున్నావ్? బుద్ధిలేదా?"

"మరండి...మరండి...నేను రోజూ స్కూలుకి అన్నం తిని వస్తానండి."

"అంటే మేమంతా అన్నం తినకుండా వస్తామా?"




"కాదండి...మరండి. నేను రోజూ వేడన్నం తిని వస్తానండి."

– వీరభద్రరావ్ పమ్మి

వేరే దిక్కుకు పోయాడట. తిరిగి వచ్చే సరికి లావణ్య పొలంబావిలో పడిపోయిందట. వివేక్, మాలినీలు గట్టిగా అరవడంతో ఒకరిద్దరు మను షులు అటు వైపు వచ్చి లావణ్యను పైకి తీసి వెంటనే ఆమెను హాస్పిటల్‌కు చేర్చారు. బావి అంచు మీద నడుస్తూ కాలుజారి లావణ్య బావిలో పడిందని మాలిని కథనం. హాస్పిటల్‌కు చేరిన కొద్దిసేపటికే లావణ్య మరణించింది.

లావణ్యను పెళ్లి చేసుకోవాలని వివేక్ నిర్ణయిం చుకున్నాడనీ, అయితే అతని ఇంట్లోని వాళ్లెవ్వరికీ అది ఇష్టం లేదనీ చూచాయగా తెలిసింది డాక్టర్ కల్పవల్లికి.

లావణ్య శవం హాస్పిటల్లో వుంది. పోస్ట్‌మార్టమ్ చెయ్యాలని నిశ్చయింపబడింది. అయితే డాక్టర్ తిలక్ హుటాహుటిన వచ్చి డాక్టర్ కృష్ణమోహన్‌తో మాట్లాడాడు. లావణ్య యాదృచ్ఛికంగా కాలుజారి బావిలో పడిపోయిందని, ఆ కేసును పోస్ట్‌మా ర్టమ్ లేకుండా బాడీని తనకు అప్పగిస్తే తర్వాత పోలీసుల నుండి గాని లావణ్య తల్లి దండ్రుల నుండి గాని ఎలాంటి ప్రాబ్లెం వుండదని పూచీ ఇచ్చాడు.

డాక్టర్ కృష్ణమోహన్ అదేం కుదరదన్నాడు. తక్ష ణమే పోస్ట్‌మార్టమ్ జరగవలసిందిగా ఆదేశాన్ని జారీ చేశాడు. కొంతసేపు వాదోపవాదాలు జరిగిం తర్వాత డాక్టర్ తిలక్ ఉగ్రుడై ఎర్రబడ్డ మొహంతో రివ్వున బయటికి దూసుకెళ్లాడు.

పది పదిహేను నిమిషాల తర్వాత కలెక్టర్ నుండి హాస్పిటల్‌కు ఫోను వచ్చింది. "డాక్టర్ కృష్ణమోహన్ ! డూ యూ ఫీల్ దట్ ఇటీజ్ అబ్సొల్యూట్లీ ఎసెన్షియల్ టు డూ పోస్ట్‌మార్టమ్ ఆన్ ది బాడీ ఆఫ్ లావణ్య? " అని అడిగాడు కలెక్టర్.

"ఎస్ సర్, దటీజ్ వాట్ వుయ్ హేవ్ టు డూ సర్" "చూడండి, అత్యంత అవసరమని మీరను కుంటే తప్ప పోస్ట్‌మార్టమ్ చేయవద్దని నా సలహా. తర్వాత మీకు ప్రాబ్లెం ఉండకుండా చూసుకుం టానని అష్యూర్ చేస్తున్నాడు డాక్టర్ తిలక్. ఐ ఫీల్ దట్ హి విల్ అప్రోచ్ ది ఎమ్మెల్లే అండ్ ది మినిస్టర్. గివ్ ఎ సెకెండ్ థాట్ అబౌటిట్" అని ఫోను పెట్టేశాడు కలెక్టర్.

డాక్టర్ కృష్ణమోహన్ ఆలోచనలో పడ్డాడు. శంభు లింగంను పిలిపించాడు. ఇద్దరూ కలిసి కొంతసేపు ఆలోచించి తర్వాత పోస్ట్‌మార్టమ్‌ను తాత్కాలి కంగా వాయిదా వేయాలని నిర్ణయానికి వచ్చారు వాళ్లు.

దాదాపు అరగంట తర్వాత లోకల్ ఎమ్మెల్లే నుండి ఫోనొచ్చింది. "సూపరింటెండెంటు గారూ లావణ్య అనే అమ్మాయి దేహానికి పోస్ట్‌మా ర్టమ్ చేయించాలని మీరు తొందరపడుతున్నారట. ఇంకా కొన్ని గంటలైనా ఆగమని నా సలహా" అని ఫోను పెట్టేశాడు ఎమ్మెల్లే.

డాక్టర్ కృష్ణమోహన్ మళ్లీ ఆలోచనలో పడ్డాడు. రెండేళ్ల క్రితం ఆ జిల్లా నుండి ఎమ్మెల్లేగా గెలిచి తర్వాత మంత్రి పదవిని పొందిన దేవయ్యకు ఎన్నికల సమయంలో కాన్వాసింగ్ కోసం డాక్టర్ తిలక్ ఆర్థికంగా ఎంతో ఉదారంగా సహాయం చేసిన సంగతి అందరికీ తెలును. ఆ లెక్కన మిని స్టర్ దేవయ్య ద్వారా తిలక్ ఫోను చేయించినా ఆశ్చర్యపడనక్కర లేదు అనుకున్నాడు డాక్టర్ కృష్ణ మోహన్.

అనుకున్నట్టుగానే మరో రెండు గంటల తర్వాత మినిస్టర్ దేవయ్య నుండి, జిల్లా ఎస్.పి.నుండి హాస్పి టల్‌కు ఫోన్లు వచ్చాయి. వాళ్లు తెచ్చిన ఒత్తిడికి లొంగిపోయి లావణ్య మృతదేహానికి పోస్ట్‌మార్టమ్ చేయకుండానే బాడీని అప్పజెప్పించాడు డాక్టర్ కృష్ణమోహన్.

డాక్టర్ కల్పవల్లికి ఆ హాస్పిటల్ వ్యాన్ల ద్వారా ఈ విషయమంతా తెలిసింది. ఏడాది క్రితం బైనాబాయి ఎంత దీనంగా విలపించినా శంభులింగంకూ, కృష్ణమోహన్‌కూ మనసు కర గక మొండిపట్టుతో ఆమె కొడుక్కు పోస్ట్‌మార్టమ్ చేయించిన సంగతి జ్ఞాపకం వచ్చి ఆమె మనస్సు కుతకుతలాడింది.

లావణ్య మృతదేహాన్ని వార్డుబాయ్‌లు డాక్టర్ తిలక్ కార్లోకి తీసుకుపోతుంటే ఆ దృశ్యాన్ని చూసిన కల్పవల్లి లోలోపలే కసిగా అనుకుంది ఈ విధంగా–

'శంభులింగం, కృష్ణమోహన్ లారా! అసలు పోస్ట్ మార్టమ్ చెయ్యాల్సింది బైనాబాయి కొడుక్కూ లావణ్యకూ కాదు. మీరు నడుపుతున్న ఈ హాస్పి టల్ వ్యవస్థకే అర్జెంటుగా పోస్ట్‌మార్టమ్ చెయ్యాలి.'

* * *

పాఠకమ్మన్యులారా! పోస్ట్‌మార్టమ్ అనేది దేనికి చేస్తారో మీకు తెలుసు కదా! పోస్ట్‌మార్టమ్‌కు ఎంత ప్రాముఖ్యం వుంటుందో కూడా మీకు తెలుసేవాయె!

## మీ మాంస



ఇదేమిలోకం రాకాసిలోకం
పట్టపగలు నడిరోడ్డున సృష్టించును బీభత్సం
ఎన్నని చెప్పను, ఏమని చెప్పను
ఆర్తనాదాలు, గృహ దహనాలు
అతని పేరు చెప్పకొని వస్తారు గూండాలు
ఈ పరగణా మాదంటారు
ఎవడా అతడు?
నిజాన్ని నిర్భయముగ చెప్పినందుకా
కోరలుచాచి ప్రాణాలు తీస్తారు
నిజాన్ని విలువులోతున పాతేస్తారు
తరాలు గడిచినా రాజ్యాలు మారినా
ఉన్నదిలే రాబందుల రాజ్యం ఇంకా
నీతినియమాలకు నీళ్ళొదిలింది
ఎన్నుకొన్నను ఏమి లాభం

ధనమే రాజ్యం ఏలుతుండగా
లేనివాడికి ఎట్లా కలుగుతుంది మోక్షం
ఏమి చెప్పినా ఫలితంలేని రోజులివేరా పాపం!
ఎవడికో జరుగును న్యాయం
అదివాడి అదృష్టం
ఎదిరించిన వాడికి ఏదో ఒక రోజున
కలుగుతుంది జైలు జీవనం
ఇంకెన్నడు వస్తుంది రామరాజ్యం?

–డా. ఎన్. అప్పన్న, లయోలా కాలేజి




◆ హాయి ◆

మిత్రుడి వద్ద వాపోయాడు గిరి.

"నేను మా ఆవిడ పాతిక సంవత్సరాలుగా ఏ బాదరబందీ – పిల్లా పీచు లేకుండా ఎంతో హాయిగా వుండే వాళ్ళం. కానీ ఇప్పుడు..."

"ఏమైంది"

"పిన్ని నన్ను బలవంతపెట్టి రిజిస్టర్ ఆఫీసులో పెళ్లి చేసుకుంది... ప్చ్"

– కె.వి.మధుసూదనరావు